విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 20 సెప్టెంబరు 2025 8 పేజీలు

స్మశానానికి ప్రత్యేక దారి కల్పించడానికి చర్యలు

తిమ్మాపల్లి హైస్కూల్ కాంపౌండ్ కూలిపోవడంతో పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - గుడిపాల: గత కొన్నేళ్లుగా చలిచీమలపల్లి కాలనీ వాసులను వేధిస్తున్న ప్రశ్నకు నేడు సమాధానం లభించింది. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం మధ్యాహ్నం గుడిపాల మండలం చలిచీమలపల్లి వద్ద నేషనల్ హైవే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు స్మశాన వాటికకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, స్మశానానికి ప్రత్యేక దారి కల్పించడానికి హైవే యాజమాన్యానికి మరియు మండల తహసీల్దార్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే హైవే నిర్మాణం

2లో

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు..

స్మూక్ష-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

: టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు స్మూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:

2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి. జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ-క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు. ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ. ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం. సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ. 9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ. 5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ. 3.50 కోట్లతో పుష్పాలంకరణ. పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం. బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు. భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక

2లో

ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై..

అసెంబ్లీలో చర్చించాలి

- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి
- వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి
- ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దుచేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర - తిరుపతి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా తిరుపతి నగరంలో నగరంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది. తప్ప ఏ ఒక్క విద్యార్థి ఖాతాలో

2లో

విగ్రహం.. వివాదం.. విచారణ..

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. ఇటీవల తిరుపతిలో శనీశ్వరుడి విగ్రహాన్ని మహావిష్ణువు విగ్రహమంటూ అసత్య ప్రచారం చేశారంటూ టీటీడీ డీఈఈ గోవిందరాజులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదయ్యింది. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని టీటీడీ పాలక మండలి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతి ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో భూమనపై విచారణ జరిపారు. విచారణ అనంతరం భూమన కరుణాకర్ రెడ్డి తన వాదనలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలు

2లో

- శనీశ్వరుడి విగ్రహంపై అసత్య ప్రచారమంటూ ఫిర్యాదు
- పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయతీ
- ఈస్ట్ డీఎస్పీ నేతృత్వంలో విచారణ
- తన వాదనలకు కట్టుబడి ఉన్నానన్న భూమన
- ఉత్కంఠ భరితంగా మారిన కేసు విచారణ
- తదుపరి చర్యలపై చర్చోపచర్చలు

రోడ్డెక్కిన అన్నదాత

- పరిశ్రమలకు తమ భూములు లాక్కుంటే బ్రతికేదెలా

- రైతుల ఆవేదన

విశాలాంధ్ర - రామకుప్పం : తమకు జీవధారమైన భూములను మినీ ఎయిర్పోర్టు కు పోను మిగిలిన ఎకరా, అర్ధ ఎకరా, భూములను పరిశ్రమల ఏర్పాటు కు తీసుకుంటే తమ జీవితాలు ఏంకావాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండల పరిధిలోని మనేంద్రం గ్రామ పంచాయతీకి చెందిన రైతులకు చెందిన భూముల సర్వే చేశారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు శుక్రవారం అధికారులు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి భూములు సర్వే చేసేందుకు చేరుకున్న వారిని అడ్డుకున్న రైతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలకు తమ భూములను

2లో

స్మశానానికి ప్రత్యేక దారి కల్పించడానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి) కారణంగా చెరువు నీరు గ్రామంలోకి చేరుతుండటం పై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేస్తూ, నీటి ప్రవాహానికి వేరే మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తరువాత కలెక్టర్ కమ్మతిమ్మపల్లి హైస్కూల్‌ను పరిశీలించారు. స్కూల్ కాంపౌండ్ వాల్ కూలిపోవడంతో విద్యార్థుల భద్రత దృష్ట్యా, త్వరలోనే నిధులు విడుదల చేసి కొత్త గోడ నిర్మించబడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు. 1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల సర్వ దర్శన టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం.రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్. 20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం.గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ. తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు. తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, ఏపి టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు. పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు. 2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు.3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు.3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం.పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం.కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు.గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు. గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన.భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు.ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు, సిఈ శ్రీ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో చర్చించాలి

(మొదటి పేజీ తరువాయి) జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువ గళం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. డిగ్రీలో విద్యార్థులు లేకపోతే ఉన్నత చదువులకు వెళ్లడానికి ఎవరు వెళ్తారు అని మండిపడ్డారు.. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలపలేదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని,, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు మంత్రులు ఏ జిల్లాలో పర్యటించిన కూడా ఆ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు తమను నిలదీస్తారని వాటి పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ హరికృష్ణ, మోహన్, ఓం రాజ్, వినయ్ నగర నాయకులు గ్రేస్, పవన్, లోకేష్, హరీష్, నాని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం..విచారణ

(మొదటి పేజీ తరువాయి) వాస్తవాల ఆధారంగానే చేశానని, తాను చెప్పిన విషయాలపై వెనక్కి తగ్గే ప్రశ్నే లేదని భూమన పోలీసుల సమక్షంలో తెలిపినట్లు సమాచారం. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయా లేదా అన్న దానిపై పోలీసులు పూర్తి నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు ఎత్తుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. భూమన అనుచరులు ఆయనపై నమోదు చేసిన కేసును రాజకీయ ప్రత్యర్థుల కుట్రగానే అభివర్ణిస్తున్నారు. కాగా, కేసు విచారణ పూర్తి అయ్యి, తదుపరి న్యాయపరమైన చర్యలపై భక్తులూ, రాజకీయ వర్గాలూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

రోడ్డెక్కిన అన్నదాత

(మొదటి పేజీ తరువాయి) ఇవ్వబోమని స్పష్టం చేశారు. శుక్రవారం మణింద్రం పంచాయతీలో జరుగుతున్న భూ సర్వే ను రైతులు అడ్డుకుని గ్రామ సచివాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భూములు కోల్పోతే తమ జీవనోపాధి కోల్పోతామని గతంలో రెండుసార్లు భూ సేకరణ చేసి మినీ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చి ప్రభుత్వానికి సహకరించమని అలాగే హంద్రీ-నీవా కాలువకు అదేవిధంగా అండర్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటుకు భూములు ఇవ్వడం జరిగిందని మిగిలిన అర్ధ ఎకరా, ఎకరా భూములను కూడా పరిశ్రమల స్థాపనకు తమ భూములు తీసుకుంటే వాటిపై ఆధారపడి తమ జీవితాలను గడుపుతున్నామవి ఆ భూములు తీసుకుంటే తమ బ్రతుకులు అంధకారమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తరుణంలో తమను ఇలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని వేడుకున్నారు ఉన్నతాధికా రులు స్పందించి తమ జీవనోపాధి కోల్పోకుండా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం మణింద్రం పంచాయతీ వీఆర్వో కు వినతి పత్రం అందజేశారు అనంతరం పోలీసులు రైతులకు సర్దిచెప్పి వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింవద్దని రైతులకు సర్దిచెప్పారు కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

రిలే నిరాహార దీక్షలో విద్యుత్ డిస్కం కార్మికులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపు మేరకు మూడవ దశ ఆందోళనలో భాగంగా శుక్రవారం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద విద్యుత్ డిస్కం కార్మికులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్కం జేఏసీ చైర్మన్ వీ. దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.., "కాంట్రాక్టర్, ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన పిఆర్సి అరియర్స్ బకాయిలు ఇంకా చెల్లించకపోవడం విచారకరమని, పెండింగ్ డిఏలను తక్షణం విడుదల చేయాలని, జేఎల్ఎం గ్రేడ్-2 కార్మికులకు ప్రత్యేక సర్వీస్ రెగ్యులేషన్స్ కాకుండా, రెగ్యులర్ ఉద్యోగులకే వర్తించే ఏపీ ఎస్ఈబి రూల్స్ అమలు చేయాలిని డిమాండ్ చేశారు.డిస్కం వైస్ చైర్మన్ జయరాం మాట్లాడుతూ., "కార్మిక సంఘాలు ఐకమత్యంగా పోరాడితే న్యాయబద్ధమైన డిమాండ్స్ సాధ్యమవుతాయని, మేనేజ్మెంట్ తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.జేఏసీ కన్వీనర్ మురళి మాట్లాడుతూ.., "ఎండనక వాననక కష్టపడుతున్న కార్మికులపై గత ప్రభుత్వం తెచ్చిన ఎస్ఓపి నిబంధనల ఆధారంగా జీతాల్లో కోత విధించడం అన్యాయమని వాటిని వెంటనే ఉపసంహరించాలని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ జయమని మాట్లాడుతూ.., "నైట్ కాలేజీలో చదివిన వారికి సాధించిన కన్వర్షన్ హక్కును నిలిపివేయడం అన్యాయమని వెంటనే ఓఅండ్ఎం కార్మికులకు జూనియర్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్లుగా కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పుత్తూరు డివిజన్, తిరుపతి ఆపరేషన్ టౌన్ డివిజన్, సర్కిల్ ఆఫీస్ నుంచి వచ్చిన కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ దీక్షలో డిస్కం జేఏసీ నాయకులు నాగరాజు, షణ్ముఖం, వెలకటూరి గోపి, ఐ. సుబ్రహ్మణ్యం, అభినయ కార్తీక్, వి.హరికృష్ణ, ఎం.ఓంకార్, పి.చక్రవర్తి, జి.ఏలుమలై, సి.శంకరయ్య, కె.ప్రభాకర్, కె.దామోదర్ రెడ్డి, కె.మహదేవన్, వి.శశిధర్ రెడ్డి, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పీఏసీ-5 భవనంలో టీటీడీ ఈవో తనిఖీలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీఏసీ-5 భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరితో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా భవనంలోని హాళు,, అన్న ప్రసాద వితరణ హాలు, కల్యాణకట్ట, మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 25వ తేదిన పీఏసీ-5 భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తుండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బారాయుడు, సిఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటిని దర్శించుకున్న తెలంగాణ కోర్టు అధికారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శుక్రవారం తెలంగాణ స్మాల్ కేసెస్ కోర్టు చీఫ్ మినిస్టీరియల్ అధికారి పీవీపీ అంజనీకుమారి దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ నాయకులు మురళి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నానో ఎరువులతో..
పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు

- జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు
- నానో ఎరువుల పై రైతుల్లో అవగాహన పెంచాలి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: నానో ఎరువులు వాడటం వల్లన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు తెలియజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హాల్ నందు వ్యవసాయ శాఖలో పని చేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులకు ఎస్ ప్రసాదరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నానో ఎరువుల ప్రాముఖ్యత, వాడకంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.., ప్రస్తుతం ఏర్పడుతున్న యూరియా కొరతను అధిగమించడానికి యూరియా వినియోగం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో నానో ఎరువులైన నానో యూరియా నానో డిఏపి వాడకం పై రైతుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ బాధ్యతను మండల వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు తీసుకుపోవాలన్నారు. యూరియా, కాంప్లెక్స్ ల రూపంలో కాకుండా నానో యూరియా, నానో డిఏపి వాడకం ద్వారా ఖర్చు తగ్గడమే కాకుండా మొక్కకు అవసరమైన పోషకాలు సరైన సమయంలో అందించడం వలన మంచి దిగుబదులు సాధించవచ్చున్నారు. కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ మేనేజర్ కే స్వరూప్ మాట్లాడుతూ.., నానో టెక్నాలజీ ద్వారా ఎరువులను తయారు చేయడం వివిధ వంటల్లో దశలవారీగా నానో ఎరువులు వినియోగం, నానో ఎరువులు వాడటం వల్ల ఎరువుల సబ్సిడీ మీద అయ్యే ఖర్చు తగ్గించవచ్చుని అలాగే ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం జోనల్ మేనేజర్ రమణారెడ్డి, సీనియర్ అగ్రనమిస్ట్ సేల్స్ ఆఫీసర్ మురళి, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ మురళి కుమార్

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలంలోని కృష్ణాపురం జలాశయాన్ని జిల్లా ఈఈ మురళి కుమార్ శుక్రవారం పరిశీలించారు. జలాశయంలో నీటి మట్టం తీవ్రంగా పెరగడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జలాశయ గేట్లను, సైరన్ పనితీరును పరిశీలించారు. మంజూరైన నిధుల తో యంత్ర భవనాల పునర్నిర్మాణ పనులకు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. డీఈఈ వరప్రసాద్ రెడ్డి, ఏఈఈ భాస్కర్, జలాశయ చైర్మన్ అణ్ణామలై, అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, టీడీపీ నాయకు రాజా, చిరంజీవి పాల్గొన్నారు.

ఆరులేన్ల రోడ్డు నిర్మాణప్రతిపాదన విరమించుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: చెన్నై నాయుడుపేట రోడ్లను కలపుతూ ఆరులేన్ల రోడ్డు ప్రతిపాదను విరమించుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ ఊరు లోపల ఆరులైన్ల రోడ్డు వద్దు, ఊరి బయట ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏవో శాంతికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గతంలో చెన్నై, నాయుడుపేటను కలుపుత తోట్టంబేడు మండలం బసవయ్యపాలెం వద్ద నాలుగు లైన్ల రోడ్డు వేశారన్నారు. అందులో కొన్ని పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. ఇపుడు నాలుగు లైన్ల రోడ్డును ఆరు లైన్ల రోడ్డుగా మార్చడం వలన తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. అభివృద్ధి జరిగిన ప్రాంతంలో రోడ్డు వెడల్పు చేయ ఎడం సరికాదన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా తొట్టంబేడు, సాంబయ్య పాళెం, కల్లివూడి రోడ్డును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ తమ సమస్యలను గుర్తించాలని వారు కోరారు.

దస్తావేజుల తయారీలో ఓటిపి విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: దస్తావేజుల తయారీలో ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, చెక్ స్లిప్ ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించి ప్రజలు సమస్యలు తొలగించాలని కోరుతూ శుక్రవారం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంటు రైటర్లు ,స్టాంపు వెండర్లు,కంప్యూటర్ ఆపరేటర్‌లు, సహాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్ర, శనివారాలలో రెండు రోజుల పాటు చేపట్టనున్న పెన్ డౌన్ కార్యక్రమం లోభాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైటర్లు మాట్లాడుతూ ఓటిపిల ద్వారా ఎన్నో ఆర్థిక లావాదేవీలు పక్క దారి పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దస్తావేజుల తయారీలో ఓటిపిల వలన రైటర్లను అనుమానంతో చూస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, కార్డుప్రైమ్ 2,0విధానంలో ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించాలని, ప్రైవేట్ అటెండెన్స్ ఆఫ్ లైన్ విధానం కాకుండా ఇది వరలో గల పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఎన్ఆర్ఐ ల ఆస్తుల విక్రయ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ మాత్రమే కాకుండా, పాస్ పోర్టుతో కూడా రిజిస్ట్రేషన్ జరిగేటట్లు 2,0లో అప్ డేట్ చేయాలని కోరారు. అనంతరం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కుమ్మర బాలాజీకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో దస్తావేజుల లేఖరులు ఉమా మహేశ్వరరావు, చంద్ర, సూర్యప్రకాష్, శ్యామరాజ్, హేమకుమార్, గురు ప్రసాద్, రూపేష్, వేణు, స్టాంపు వెండర్లు, చెంచుక్రాంతికుమార్, మణి, కిరణ్, శివయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో గూడూరు నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధినేత వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ఛలో మెడికల్ కాలేజ్ లో భాగంగా జోనల్ 4 స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మదనపల్లె మెడికల్ కాలేజ్ సందర్శన కార్యమానికి నెల్లూరు జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఊటుకూరు నాగార్జున్ తో కలిసి, వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి,గూడూరు మండల ఎంపీపీ గురవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సర్ఫ్‌లెస్ ఎస్కేప్ సిస్టమ్ ద్వారా హంద్రీనీవా నీటితో రెండు చెరువులకు నీళ్లు

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ స్థంబాలు కూలడంతో హంద్రీనీవా కాల్వ నుండి కృష్ణా జలాలు సర్ఫ్ లెస్ ఎస్కేప్ సిస్టమ్ ద్వారా వెళ్లడంతో రెండు చెరువులకు నీళ్లచేరాయి. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తోటకనుమ విద్యుత్ సబ్ స్టేషన్ వి. కోట ల మధ్య విద్యుత్ స్థంభాలు నేల కొరిగాయి. దీంతో పంప్ హౌస్ లకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో పంప్ హౌస్ వద్ద హంద్రీనీవా కాల్వలో ఉండే కుంటలలో నీటి ప్రవాహం పెరిగి కాల్వ సర్ఫ్ లెస్ ఎస్కేప్ వాల్ నుండి అధి మొత్తం లో నీళ్లు బయటకు వెళ్లాయి. ఈ నీళ్లు కాల్వకు దిగువనున్న చిన్నశ్యామ, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లోని చెరువులకు చేరి చెరువులు నిండి మిగిలిన నీళ్లు వృధాగా అటవీ మార్గం ద్వారా తమిళనాడు వైపుకు ప్రవహించాయి. మరుసటి రోజు ఉదయం అధికారులు విద్యుత్ స్తంభాలను క్రమబద్ధీకరించి విద్యుత్ సరఫరాను మెరుగు పరచడంతో నీటి ప్రవాహం అదుపులోకి వచ్చి కాల్వ ద్వార కుప్పం వైపుకు నీళ్లు వెళ్లాయి. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో ని కీలపల్లి చెరువు హంద్రీనీవా నీళ్లు దాసార్లపల్లి చెరువు నిండి మొరవ నుండి వస్తుండగా పైపల్లి, పత్రపల్లి చెరువులకు నీళ్లు విడుదల చేశారు. అయితే కీలపల్లి చెరువు కు ఎగువనున్న కర్నాటక ప్రాంతంలో జోరుగా వర్షాలు కురుస్తుండటంతో అక్కడి నీళ్లు భారీగా వస్తున్నాయి. దాదాపు నూట పది ఎకరాల విస్తీర్ణంలో ని కీలపల్లి చెరువు ఒక్కసారి నిండితే దాదాపు మూడు నుండి నాలుగు సంవత్సరాల వరకు తాగు నీటి సమస్యలు రావని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

సూళ్లూరుపేట పురపాలక సంఘం నందు 'స్వచ్ఛత హీ సేవ'

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ఈ సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 18 నుంచి 02.10.2025 వరకు "స్వచ్ఛత హీ సేవ" అను కార్యక్రమం చేయుటకు గౌరవ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన నేపథ్యంలో సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో యూనిట్స్ గుర్తించి మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య ఆదేశానుసారం సూళ్లూరుపేట పట్టణం నందు శుక్రవారం "స్వచ్ఛత హి సేవ " కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట పురపాలక సంఘం నందు యూనిట్స్ శుభ్రపరచడం చేశారు సూళ్లూరు మరి యు నాగరాజపురం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ మాట్లాడుతూ పుర వీధిలో చెత్త వేయరాదని అటులనే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు అదేవిధంగా శ్రీ భారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్, వనంతోపు నందు పిల్లలచే స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞను చేపించడం జరిగింది తదుపరి సూళ్లూరు నందు నెర్రి కాలువ ఆవరణ ములో మరియు ఉల్లపడవ రోడ్డు నందు శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పురపాలక సంఘం శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.వెంకటేశ్వర్లు సచివాలయ పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది శానిటరీ మేస్త్రిలు మరియు పరిశుధ్య కార్మికులకు పాల్గొనడం జరిగింది.

సచివాలయాల్లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోనే సచివాలయం ఒకటి రెండు మూడులను శుక్రవారం ఉదయం ఎంపీడీవో టీ.చంద్రమౌళి ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు మరియు ప్రభుత్వం సర్వేలపై ఎప్పటికప్పుడు అప్డేట్‌లో ఉండాలని పంచాయతీ కార్యదర్శి జి నాగరత్నమ్మకు సూచనలు జారీ చేయడం జరిగింది. సచివాలయం సిబ్బంది వినియోగదారులకు సేవలు అందించాలన్నారు.

యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోవాలని డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు డిమాండ్ చేశారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీ, డీసీసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం డీఆర్వో నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యకులు సింగం రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కృత్రిమ కొరతతో ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను నివారించి రైతులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీప్రధాన కార్యదర్శి వెంకట నరసింహంటలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధనరెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరారెడ్డి, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడా పోటీలకు 163 మంది ఎంపిక

విశాలాంధ్ర - రామచంద్రాపురం: జోనల్ స్థాయి క్రీడా పోటీలకు 163 మంది విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కోఆర్డినేటర్ శివకుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-14 అండర్-17 విభాగంలో బాల బాలికలు కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాట్మెంటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ లలో 291 మంది క్రీడాకారులు పాల్గొనగా 163 మంది జోనల్ లెవెల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. అనంతరం ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు మాట్లాడుతూ క్రీడలతో మెరుగైన ఆరోగ్యం, శారీరక దృఢత్వం, ఎదుటివారితో స్నేహపూర్వకంగా మెలగడం వంటి మంచి లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. సిఆర్సి ప్రధానోపాధ్యాయులకు సుజన కుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి భార్గవి, పీడీలు గోపీనాథ్, గోవిందరాజులు, దేవరాజులు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ డిఎస్పీగా బివి శ్రీనివాసులు

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బి.వీ శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.శ్రీసిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న బి.వి శ్రీనివాసులకు డీఎస్పీగా పదోన్నతి లభించింది.ఈ నేపథ్యంలో డీఎస్పీ పోస్టు ఇక్కడ ఖాళీగా ఉండడంతో బి.వి శ్రీనివాసులను శ్రీసిటీ డిఎస్పీగా కొనసాగించడానికి పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో శ్రీసిటీ డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వాడ శ్రీసిటీలో శాంతి భద్రత పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.అలాగే ఇప్పటికే శ్రీసిటీలో పారిశ్రామికరణ పుంచుకోవడంతో వాహన రాకపోకలు, కార్మికుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

సింగల్ విండో అధ్యక్షుడిగా వెంకటేష్

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం అధ్యక్షుడుగా జనసేన మండల అధ్యక్షులు పామూరు వెంకటేష్ని నియమించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీలు సంబంధించినటువంటి నామినేటెడ్ పదవిలో జనసేన పార్టీకి ఈ సింగల్ విండో అధ్యక్ష పదవి తక్కిందన్నారు నేడు శుక్రవారం అధ్యక్ష పదవిని తీసుకోవడం జరిగిందన్నారు ఇందులో డైరెక్టర్గా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీపీ శిష్యుడు అబ్దుల్ సలాం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లోన్లు ఎరువులు తమన్ తో సహాయ సహకారాలు అందించి రైతులకు సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు రైతులు పాల్గొన్నారు.

ప్రేమ జంటలను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలో ప్రేమ జంటలను టార్గెట్ చేసి వారిని బెదిరించి నగలు డబ్బులు దోచుకుంటున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రెండు బంగారు చైన్లతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు వన్ టౌన్ సిఐ మహేశ్వర్ తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నగరం కొండారెడ్డిపల్లి చెందిన అఖిల్ (30) అనే వ్యక్తి నగరంలో జనసంచారం తక్కువగా ప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న ప్రేమ జంటలను టార్గెట్ గా చేసుకొని వారిని కత్తితో బెదిరించి వారి వద్ద బంగారు నగలు డబ్బులను దోచుకు వెళ్లేవాడని. ఈ సంఘటనపై పలు ఫిర్యాదులు అందడంతో శుక్రవారం నగరంలోని పివికేఎన్ కాలేజీ వెనుక ఉన్న అడవి ప్రాంతంలో సంచరిస్తున్న అఖిల్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12 గ్రాముల రెండు బంగారు చైన్లతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

భూ సేకరణ పరిహారం అనుమతులు పొందాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఏపీఐఐసీ భూములకు సేకరించిన భూములకు పరిహారం పొందని రైతులు సమస్యల పరిష్కరించుకోవాలని తహశీల్దార్ శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఆలత్తూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ పరిశ్రమల కోసం గ్రామంలోనే భూములను ఏపీఐఐసీ అప్పగించారు. వాటిలో పలు కారణాలవల్ల పరిహారం పొందిన రైతులు ఈ సమావేశం ద్వారా సమస్యను పరిష్కరించుకొని రికార్డులో నమోదు చేసుకుని పరిహారం పొందాలన్నారు. ఈ సభలో వీఆర్వో భాస్కర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-తిరుపతి: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వీధి వ్యాపారుల హక్కులను ప్రభుత్వాలు గుర్తించి, మౌలిక వసతులు కల్పించాలని లేకుంటే వీధివ్యాపారులను సంఘటితం చేసి ఉద్యమం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు యం.ఆర్. పల్లి సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ కూడలి వద్ద వ్యాపారుల సంఘం బోర్డ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివ కుమార్ మాట్లాడుతూ గేట్ వసూళ్లు, పోలీసుల ఫైన్లతో వీధి వ్యాపారులపై లక్షల రూపాయలు భారాలు పడుతున్నాయన్నారు. కేంద్రం ఇస్తున్న ముద్రా రుణాలు అందటం లేదన్నారు. స్థానిక నేతల అవినీతి వీధి వ్యాపారులను కూడా వదలడం లేదన్నారు. ప్రధానంగా కార్పొరేషన్ వసూలు చేసే గేట్ వసూళ్లు నిలిపేయాలని, పోలీసుల ఫైన్లు ఆపాలని డిమాండ్ చేశారు. వ్యాపారుల సమగ్ర సర్వే నిర్వహించి వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి, సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు కే.ముని బాలాజీ, ఎం.శ్రీనివాసులు, వెంకటేష్, సురేష్, ఏపీ బాల, పద్మనాభ రెడ్డి, గోవిందస్వామి, రామచంద్రయ్య, రాజశేఖర్, శంకర, సుధీర్, రమేష్, అక్రమ్, వెంకటరమణ పాల్గొన్నారు.

'మన డబ్బులు మన లెక్కలు'పై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని చెర్లోపల్లి- 3 పేరూరు- 4 గ్రామాల సమాఖ్య స్థాయిలో శుక్రవారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన "మన డబ్బులు మన లెక్కలు" మొబైల్ యాప్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెలుగు (డిఆర్డిఏ) టి.ఎన్. శోభన్ బాబు హాజరయ్యారు.మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, యాప్ ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు తమ పొదుపులు, రుణాలు, చెల్లింపులు, ఇంకా చెల్లించాల్సిన బాకీల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. లెక్కల్లో లోపాలు ఉంటే గ్రీవెన్స్ రైజ్ చేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. అలాగే సభ్యుల వ్యాపార, పారిశ్రామిక కార్యకలాపాలను కూడా యాప్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈజీపీ పథకాల ద్వారా మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో ఎదగాలని సూచించారు. ఈ యాప్ వలన సంఘ లెక్కలు భద్రతగా ఉండి, అవకతవకలు తగ్గుతాయని వివరించారు.సదస్సు అనంతరం ర్యాలీ నిర్వహించి 'మన డబ్బులు మన లెక్కలు'పై నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు, సిఆర్పీలు పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-రామకుప్పం: నూతనంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటరమణ ను జనసేన మండల అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసైనికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువలు కప్పి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు అదేవిధంగా నూతనంగా ఎన్నికైన వెంకటరమణ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో పార్టీని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అదే విధంగా పార్టీ అధినాయకులు తనపై నమ్మకంతో ఇంత పెద్ద పదవిని కట్టబెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పవన్, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజప్ప, పార్టీ జనరల్ సెక్రటరీ భాస్కర్, జనసేన నేతలు వినోద్, గజేంద్రుడు, సురేష్, మునెప్ప, భాను, మహేష్, గిరి పాల్గొన్నారు.

పోషణ, సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణ పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ పరిధిలోని నమాజ్ కట్ట, పి.ఎస్ఆర్ పార్కు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా సెక్టార్ సూపర్ వైజర్ సుజన ఆద్వర్యంలో పిల్లలు, తల్లులు పోషణలో పురుషుల భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కుటుంబ బంధం, సమాజంలో లింగ సమానత్వం పెరుగుతుందన్నారు. పోషకాహారం వండే సమయంలో వైద్య పరీక్షల సమయంలో సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు జయశ్రీ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తుకు బానిస కావద్దు

గూడూరు రెండో పట్టణ ఎస్సై సుబ్రహ్మణ్యం రాజు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోనీ కళాశాలలో చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని గూడూరు రెండో పట్టణ ఎస్సై సుబ్రమణ్య రాజు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల, ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకంపై జరిగే అనర్థాలపై అవగాహన సదస్సును రెండో పట్టణ పోలీసులు నిర్వహించారు. రెండో పట్టణ ఎస్సై సుబ్రమణ్య రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల వాడకం నివారణ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సూచించారు. గూడూరు పట్టణంలో జరగనున్న జండా ఉత్సవాల్లో విద్యార్థులు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా ఉండాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను జండా ఉత్సవానికి ముందస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ చేసుకొని స్థానిక మండల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రెండు లక్షల రూపాయల సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

సీనియర్ బాలుర వాలీబాల్ విన్నర్ ముత్తుకూరు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరసనపల్లి వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి వాలీబాల్ పోటీలు అండర్ 14, అండర్ 17 బాలుర మరియు బాలికల విభాగంలో పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ మాట్లాడుతూ పిల్లలు ఆటల్లో మంచిగా రానించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలన్నారు. మండలంలో వివిధ పాఠశాలల నుండి మొత్తం 33 జట్లు అన్ని విభాగాల్లో పాల్గొన్నాయి. సీనియర్ బాలుర వాలీబాల్ విజేత ముత్తుకూరు జట్టు, రన్నర్ అమ్మరాజు పల్లి జట్టు, సీనియర్ బాలికల వాలీబాల్ విన్నర్ ఎంజెపిఏపి, రన్నర్ కరస నపల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ బాలుర వాలీబాల్ విన్నర్ నేలపల్లి ఉన్నత పాఠశాల జట్టు, రన్నర్ అమ్మరాజు పల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ బాలికల వాలీబాల్ విన్నర్ నేలపల్లి జట్టు, రన్నర్ శంకర్రాయలపేట జట్టు. కార్యక్రమంలో మండలంలోని పీడీలు చంద్రశేఖర్, అమర్, రెడ్డమ్మ, ప్రసూన, సోము, అన్నాదురై, షఫీ, రమణ, దుర్గ, శ్రీధర్, నాని, శేషు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాదంకిలో 'స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం గాదంకి గ్రామంలో శుక్రవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 62 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాకాల వైద్యులు డాక్టర్ అలగ్జాండర్ మాట్లాడుతూ స్వస్తినారి స్వసక్తి పరివార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలలో ఆరోగ్య ప్రమాణాలు పెంపొందించడం, శక్తి సామర్థ్యాలు మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు అలెగ్జాండర్, బాబు, సూపర్వైజర్ చిట్టెమ్మ, ఆరోగ్య సిబ్బంది సుధ, సుష్మ స్వరాజ్, లలిత, డిస్నీ, షరిమాబి, రెడ్డెమ్మ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో

బిపి, షుగర్, డెంగీ పరీక్షలు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని పెద్దవెలగటూరు పంచాయతీలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ మురళి ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, షుగర్‌కి పరీక్షలు, బిపి, డెంగీ మరియు మలేరియా పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ పైన అవగాహన మరియు స్క్రీనింగ్ చేయడం జరిగిం ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్య సలహాలు, మంచి పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. సీజనల్ వ్యాధులు, చర్మ వ్యాధులు గురించి వివరించడం మరియు మాత్రలు, సిరప్స్, ఇతర మందులు వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ ప్రోగ్రామ్‌కు సూపర్వై జర్, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ ఆశాస్ పాల్గొన్నారు.

టెంపో ట్రావెలర్ ఢీకొని ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం పానటూరు వద్ద ఉన్న కృష్ణ గ్రానైట్ ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వెల్లూరు వైపు నుండి చిత్తూరు వైపు వస్తున్న టెంపో ట్రావెలర్ వెనుకనుంచి వస్తూ నడుచుకుంటూ వెళున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయాడు. స్థానికులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి గురించి వివరాలు తెలియనందున, ఎవరైనా సమాచారం తెలిసిన వారు గుడిపాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను 9440796712 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

నేడు చలమంగళం పంచాయతీలో స్వామిత్వ సర్వే

విశాలాంధ్ర-పెద్దపంజాణి: స్వామిత్వా సర్వేలో భాగంగా గ్రామ కంఠలలో గల ఇంటి స్థలాలకు, మరియు ఖాళీ స్థలాలకు ఆస్తి యాజమాన్యపు ధ్రువీకరణ పత్రములు ఇవ్వడానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతున్నది ఈ సర్వేలో ప్రజలందరూ కూడా వారి వారి ఇళ్లను, ఇంటి స్థలాలను, ఖాళీ స్థలాలను అందరూ కూడా దగ్గరుండి సర్వే చేయించుకోవాల్సిందిగా చలమంగళం గ్రామపంచాయతీ చిన్నేపల్లి గ్రామంలో తెలపడమైనది. ఈ సర్వేకు ఎంపీడీవో కే ఎన్ బాలాజీ సర్వేని పర్యవేక్షించడం జరిగినది. ఈ సర్వేలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీరామ్ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ మరియు ఇతర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఆర్డిఓ మురళికి 14 రోజులు రిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో భూ దస్త్రాల దహనం కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఆర్డిఓ మురళికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ చిత్తూరు ప్రత్యేక సిఐడి కోర్ట్ జడ్జి షేక్ బాబాజాన్ శుక్రవారం తీర్పునిచ్చారు. దీంతో ఆయనను చిత్తూరు జైలుకు తరలించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో గత ఏడాది జూలై 21 తేదీన జరిగిన భూ దస్త్రాల కేసులో నిందితుడుగా ఉన్న మదనపల్లి మాజీ ఆర్డిఓ మురళికి ఇచ్చిన మధ్యంతర బెయిల్ ను సుప్రీంకోర్టు రద్దు చేయడంతో, శుక్రవారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో సిఐడి అధికారులు అదుపులోకి తీసుకొని చిత్తూరు సిఐడి కోర్టులో హాజరు పరిచారు. దీనిపై జడ్జి మాజీ ఆర్టీవో మురళికి 14 రోజులు పాటు రిమాండ్ విధిస్తూ ఆదేశించారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబరు 77ను రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర వ్యాప్తంగాపెండింగ్‌లో ఉన్న రూ.6,400కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉన్నత విద్యాకు శాపంగామారిన జీవో నెంబరు77ను రద్దు చేయాలని, విద్యార్థులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీల్లోచర్చించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిల ముని చందు, నియోజకవర్గయ అధ్యక్ష, కార్యదర్శులు అభి, శివ అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన రూ.600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ మార్చ్ లో కంప్లీట్ అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎత్తిన జెండా దించకుండా పోరాడుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ముఖేష్, చైతు, సల్మాన్, షాహిద్, హనీ, చరణ్ పాల్గొన్నారు.

అనుమతులు లేని భవన నిర్మాణాల తొలగింపు

విశాలాంధ్ర-తిరుపతి: నగరపాలక సంస్థ పరిధిలోని గోదా దేవి మార్గం లోని వెంకటేశ్వర స్కూల్ వెనుక భాగంలో అనధికారికంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించామని డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఖాన్ మాట్లాడుతూ నగరంలోని గోదా దేవి మార్గంలోని వెంకటేశ్వర స్కూల్ వెనుక అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుండి అనుమతులు లేని భవన నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారని తెలిపారు. నగరంలో అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీసీపీ వెంట ఏసిపి మూర్తి, మధు, టిపిఓ వంశీ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం లోని చేరాల గ్రామ పంచాయతీ ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. చిత్తూరు జిల్లాలో 538 మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల వైద్యాధికారిని మోనా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ కాన్సర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మూడు పంచాయతీల నుంచి మహిళలు భారీ సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆయుష్ వైద్యాధికారి ఎం ఎల్ హెచ్ పి లు సిహెచ్ఓలు ఏఎన్ఎంలు ఆశావ కార్యకర్తలు 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటరులో పోషకాహార మహోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు ప్రాజెక్టు పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు కామరాజు నగర్ ఏరియాలోని 3 అంగన్వాడీ కేంద్రాలు కలిసి ఫుడ్ గ్రూప్స్ గురించి వివరించడమైనది. తంద్రుల ఆధ్వర్యంలో పోషకాహార వంటల పోటీలు మరియు తంద్రుల ఆధ్వర్యంలో పోషణపై కమ్యూనిటీ ప్రతిజ్ఞ నిర్వహించడమైనది. గొల్లపల్లి పీహెచ్సీ పరిధిలోని తడుకు సచివాలయం లో ఆరేటమ్మ కాలనీ యూపీహెచ్సీ పరిధిలో మరియు సిఎల్ఎఫ్ సభ్యులకు పోషకాలపై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్య గీతాంజలి శ్రీదేవి అనిత మరియు మహిళలు పురుషులు పాల్గొని పోషణ మాస ఉత్సవాల కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మహిళా స్వయం అభివృద్ధి కోసం వృత్తి విద్యా శిక్షణ



విశాలాంధ్ర-పుత్తూరు: తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), చిత్తూరు వారి సహకారంతో పుత్తూరు మండలం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త బి దివ్య సుధ మాట్లాడుతూ జిల్లాలో గత 32 సంవత్సరాలుగా కే. వి కే వారు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతు సంఘాల ప్రాముఖ్యత, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, వ్యవసాయ డ్రోన్ ల వినియోగం, నేల మరియు నీటి సంరక్షణ పద్ధతులు, వివిధ ఆహార ఉద్యాన పంటలలో నూతన రకాలు మొదలైన అంశాల గురించి వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి బి.దివ్య సుధ, మహిళలు వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలతో స్వయం అభివృద్ధితో పొందవచ్చు అని వివరించారు, రాస్ మహిళా క్రాంతి వారు 20కుట్టు మిషన్లో 20 మంది మహిళల కు ఈ కార్యక్రమంలో ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం మహిళలు స్వయం ఉపాధి పై ఎంతైనా దృష్టి పెట్టాల్సి ఉందని ప్రస్తుతం ప్రతి మహిళ తమకంటూ స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని,మనకు అందుబాటులో ఉన్న సహజ వనరుల తో మరియు వ్యవసాయ ఉత్పత్తులతో ఉప ఉత్పత్తులు తయారు చేసి మార్కెటింగ్ చేసుకుంటే దాని వలన ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి అంతే కాకుండా సాధారణంగా దొరికే కాయకూరలు తో పచ్చళ్ళు అలాగే మిల్లెట్స్ తో విలువ ఆధారిత ఉత్పత్తులు, పండ్ల తో శీతల పానీయాలు తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకుంటే స్వయం ఉపాధిని పొందవచ్చు , వీటితో పాటుగా పుట్టగొడుగుల పెంపకం కూడా నేర్చుకొని మరింత ఆదాయం పొందవచ్చని, పైన చెప్పిన కార్యక్రమాలు అన్నిటికీ కూడా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ ఇవ్వబడుతుందని కనుక ఈ కార్యక్రమాల్ని ఉపయోగించుకొని మహిళా రైతులు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లవచ్చుఅని వివరించారు. స్వచ్ఛోత్సవ్ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమం నిర్వహించాము , పరిసరాలు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాము రాస్ సిబ్బంది తేజ్ గారు ఫీల్డ్ ఆఫీసర్, ప్రకాష్ , ముని శేఖర్ వీరు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రాస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో రాస్ మహిళా క్రాంతి సిబ్బంది, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ,మరియు మహిళ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: స్థానిక ఎస్.వి.ఎస్.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), సూళ్లూరుపేట తిరుపతి జిల్లా. శ్రీ సిటీలోని ఇసుజు మోటార్స్ మరియు జెకెసి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్రంలోని పలు జిల్లాలు నుంచి యువతి, యువకులు జాబ్ మేళాకు హాజరైనారు. ఈ జాబ్ మేళాకు 125 మంది డిప్లొమా, డిగ్రీ, ఐటిఐ చదివిన విద్యార్థులు హాజరైనారు. వీరికి రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ విభాగాలకు 60 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని ఎస్.నరేష్, హెచ్.ఆర్.మేనేజర్ తెలియజేశారు. వారి సిబ్బంది జై. అజయ్ కుమార్, హెచ్ఆర్, వంశీకృష్ణ హెచ్ఆర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జెకెసి కోఆర్డినేటర్స్, సి.హెచ్. మధుబాబు, డాక్టర్. జి.కె.ప్రసాద్, ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎల్.బి. శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

ఐరాల, పూతలపట్టు మండలాల సరిహద్దు ప్రాంతంలో పందుల అల్లకల్లోలం

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా ఐరాల మండలం

ముదిగోళం పోస్ట్ పందిగుట్టూరు గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే వ్యక్తి పీలేరు నుంచి కొంతమంది వ్యక్తులను మరియు సుమారు 200 పందులను తీసుకుని వచ్చి ఐరాల మండలం ముదిగోళం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిలో షెడ్లు వేసుకుని ఉన్నారు. పూతలపట్టు మండలానికి చెందిన పుచ్చకాయల చెరువు మరియు ఆ పరిసర కాలవలు, కుంటలు కలుషితం చేస్తున్నాయి. వ్యవసాయ భూముల్లోని పంట పొలాలు మామిడి తోపులు నాశనం చేస్తున్నాయి. దీనివలన పరిసర గ్రామస్తులు వ్యవసాయదారులు ఇబ్బందులు కు గురిఫుతున్నారు. అదే కాకుండా వర్షాకాలం కాబట్టి భయంకర మైన జ్వరము తలనొప్పి వాంతులతో సతమతమవుతున్నారు. మండల తాసిల్దారు తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్తుల విజ్ఞప్తి.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పూడి కొత్త హరిజనవాడకు చెందిన పాచి బత్తెయ్య అనే వ్యవసాయ కూలీ(డ్రైవర్) ట్రాక్టరు తిరగబడి మృతి చెందాడు. శుక్రవారం ఈ ఘటన జరిగింది. తాళ్లూరి మురళి యాదవ్ అనే రైతు దగ్గర ఈయన కొన్నేళ్లుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో భాగంగా స్వర్ణముఖినది సమీపాన ఉన్న తాళ్లూరు మురళి పంట పొలాల్లో ట్రాక్టర్ దున్నుతుండగా ట్రాక్టర్ అదుసులో దిగబడి పోయింది. ట్రాక్టర్ ని బయటికి తీసే క్రమంలో ట్రాక్టర్ హఠాత్తుగా వెనుకకు తిరగబడి పోయింది. డ్రైవర్ బత్తెయ్య అక్కడికక్కడే బురదలో కూరుకుపోయి మృతి చెందాడు.

మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర-పాకాల: మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సోకేసు నమోదు చేసినట్లు పాకాల సిఐ సుదర్శన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలం మొగరాల గ్రామానికి చెందిన మహమ్మద్ అలీ (శివ) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక గురువారం సాయంత్రం ఇంటి సమీపంలోని గుడి వద్ద ఆడుకుంటుండగా మాయమా టలు చెప్పి ఆటోలో గ్రామ శివారు ప్రాంతానికి తీసుకుని వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకొని అతడికి దేహ శుద్ధి చేసి పాకాల పోలీస్ స్టేషన్లో అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతనిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఈఎస్ఐలో నోటి కాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక ఆర్.సి.రోడ్ లోని ఈ.ఎస్.ఐ. ఆసుపత్రి లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం.శ్యాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు వంటి వాటికీ ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, బ్రెస్ట్ కాన్సర్ పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్లు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్. పద్మహస్త, ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఏ.వి.ఎస్. ప్రసాద్, డెంటల్ డాక్టర్ సునీత రాణి, సర్జికల్ విభాగం స్పెషలిస్ట్ డాక్టర్స్ పి.భాస్కర్ రావు, సరిన్ బాబు, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని హోంగార్డు ఉన్నతాధికారులు అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాల యయంలో విధులు నిర్వహిస్తున్న 20మంది హోంగార్డులతో ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులతోఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలి అనేదానిపై వివరించారు. విధుల్లో మెళకువలు, డ్రైవింగ్‌లైసెన్సు, ఐడీకార్డులపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ఇంకా చేసుకోని హోం గార్డులు త్వరగా చేయిఒంచుకుని ఆ వివరాలను కార్యాలయానికి తెలియజే యాలన్నారు. వాటి ఉపయోగాలను వివరించారు.

ఏడుగురికి జైలు శిక్ష విధించిన కోర్టు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఒక్కొక్కరికి సుమారు 20,000 రూపాయలు చొప్పున జరిమానా ఆర్.ఎస్. ఏ.డి.జె కోర్టు న్యాయమూర్తి, నరసింహమూర్తి శుక్రవారం తీర్పు మేరకు ఏడుగురికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు విధిస్తూ ప్రకటించిన వివరాలు తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కారణి మిట్ట గ్రామానికి చెందిన తంబి స్వామి, సమ్మిటి పెద్ద గురవయ్య, కారణి రామయ్య, పిగిలాం మోహన్, పిగిలాం వెంకటయ్య, చెరివి శ్రీనాథ్, చెరివి రమణయ్య, వెంకటగిరి మునిరత్నం, వీరంతా కలిసి ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ కట్టుబడిన కేసులు క్రైమ్ నెంబర్ 27/2016 గతంలో పనిచేసిన సబ్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి విధి నిర్వహణలో పకడ్బందీగా వీరిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. అప్పట్లో కేసు నమోదు చేశారు రిమాండ్ కు తరలించారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు డిస్ట్రిక్ జైల్ చిత్తూరులో అప్పగించడం జరిగింది.ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు మూడేళ్లు జైలు శిక్ష - ఏడుగురికి కలిపి ఒక్కొక్కరికి చొప్పున 20 వేల రూపాయలు మొత్తం జరిమానము రూ.1,40,000/- ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు వెలువడింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు పర్యవేక్షణలో, గతంలో నమో దైనకేసు కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ పకడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు.ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్ట్‌లో అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు, ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని తిరుపతి జిల్లా, ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలిపారు. ముద్దాయిలకు శిక్ష పడేలా సహకరిస్తున్న శ్రీకాళహస్తి నరసింహమూర్తి, మరియు కోర్టు విధులు నిర్వహించిన ఏఎస్ఐ, ఏ.నారాయణమూర్తి సిబ్బందిని ఆయన అభినందించారు.

హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 'ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్' కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును వెంకటగిరి లోని "జెడ్.పి.హైస్కూల్" నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ కె.బాలాజి మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాప్తి కారకులు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో

హైస్కూల్ హెడ్ మాస్టర్ యమ్. శశికళ, ఉపాధ్యాయులు పి.శివ, వై.శాంతి, ఓ.ఆర్.డబ్ల్యు వి.ముని కుమారి, పి.ఇ లు మరియు 75 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి కాలేజిమిట్ట ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 50 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 10 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

మత్స్యకారుల భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-కోట: కోట మండలం గోవిందపల్లిపాలెం గ్రామంలో శుక్రవారం మత్స్యకారుల భద్రతపై అవగాహన కార్యక్రమం మెరైన్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాహసీల్దార్ జయజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మత్స్య కారులు చేపలు వేటాడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పై అధికారులకు నివేదిక పంపి సమస్యల పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి.,ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్, మత్స్యశాఖ అధికారి రెడ్డి నాయక్, ఎస్.ఐ పవన్ కుమార్, మెరైన్ ఎస్.ఐ శివ సౌమ్య అటవీ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ చైర్మన్ పదవిపై పునరాలోచించి నిర్ణయం తీసుకోండి: కోట వినుత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ఏడాదిగా శివయ్య సేవ భాగ్యం అధికార పార్టీ టిడిపి సీనియర్ నేత చెంచయ్య నాయుడికి శివయ్య సేవ భాగ్యం వరిస్తుంది అని సాక్షాత్తు పలు సమావేశాలు ఎమ్మెల్యే చెప్పడం. ప్రస్తుత పరిణామాలు తారుమారు కావడం జనసేన పార్టీకు చైర్మన్ గిరి పీఠం దక్కడంతో ఉమ్మడి పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రావేశాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కోటా వినుత ఓ లేఖను విడుదల చేసింది. జనసేన పార్టీ అధినేతకు లేఖను పంపడం జనసేన పార్టీలో గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ గా మారుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన కొట్టే సాయికు చైర్మన్ పదవి ఎలా కల్పిస్తారని పార్టీ కోసం కష్టపడిన జనసైనికులు చాలామంది ఉన్నారని వారిని పక్కనపెట్టి కొట్టేసాయికి ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కొట్టేసాయికు చైర్మన్ పదవిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని, తనపై జరిగిన రాజకీయ కుట్రలు ప్రధానమైన వ్యక్తుల్లో కొట్టే సాయి ప్రసాద్ ఒకరని దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం కు పత్రిక ముఖంగా తెలియజేస్తానని అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి వివరించడం ఆధారాలు ఇవ్వడం జరిగిందని, నిజాయితీగా నిజంగా కష్టపడ్డ వారిని గుర్తించి ఎంపిక చేయాలని తెలిపారు.

మొక్కులు తీర్చుకున్న గూడూరు డిఎస్పి

విశాలాంధ్ర-వెంకటగిరి: గూడూరు గీత కుమారి జాతర నిర్వహణలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జాతర జరిగినందుకు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి తన మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు గొల్లగుంట రాము పుత్ర శివప్రసాద్ తిరుపాల్ రెడ్డి చరణ్ పాల్గొన్నారు.

జేశాప్ తిరుపతి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రంలోనే ఏకైక జర్నలిస్టు క్రీడా సంఘంగా గుర్తింపు పొందిన జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. జేశాప్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, తిరుపతి జిల్లా ఇంచార్జ్ నరేష్ ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతి కరకంబాడి రోడ్డులోని సివి క్రికెట్ అకాడమీలో జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేశాప్ గత జిల్లా కమిటీ అధ్యక్షులు తిరుపతి ఆంధ్రప్రభ రిపోర్టర్ పులుగూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కాళహస్తి సాక్షి రిపోర్టర్ ఎన్.శ్రీనివాసులు సమక్షంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే నూతన జిల్లా కమిటీని వారు ప్రకటించారు. జేశాప్ ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నారా హరిబాబు, కోశాధికారిగా నరేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా పి.సుబ్రమ్మణ్యం, దుగ్గాని ప్రసాద్ నెల్లూరు శ్రీనివాసులు, ఉప కార్యదర్శులుగా కామేశ్వరయ్య, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, సీనయ్య ఎన్నిక కాగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నాగార్జున, ప్రతాప్ కుమార్, చిన్నబాబు, మునిశేఖర్, అమర్నాథ్, విజయ్ కుమార్, మునికృష్ణారెడ్డి, భాస్కర్, లోకేష్ రాజు, సతీష్ కుమార్, తులసి రామ్, జగదీష్, మనోహర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేశాప్ జిల్లా, రాష్ట్ర నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జర్నలిస్ట్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక వనజా కృష్ణ కళ్యాణ మండపం నందు ఏబీవీపీ సైదాంతిక శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, విద్యార్థుల సమస్యలు మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని వారు తెలియజేశారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు. భరతమాతను విశ్వ గురువు చేయాలనే ప్రయత్నంతో అది విద్యార్థులు జాతీయవాదులుగా మారితేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తిరుపతి జిల్లాల నుండి ముఖ్యమైన విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు. ఈ రెండు రోజులపాటు అనేక రకాల విద్యార్థి ఉద్యమాలపై, కళాశాలలో ఏబీవీపీ పని పెంచడం ఎలా, విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దడం ఎలా ఇలా పలు రకాల అంశాల పైన చర్చ కార్యక్రమాలు కూడా జరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమశేఖర్, విభాగ్ సంఘటన కార్యదర్శి సత్యనారాయణ, రెండు జిల్లాల విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల గోల్ మాల్‌పై లోకాయుక్తలో కేసు

- ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసియున్న జిల్లా అధికారులు
- నవంబరు 19వ తేదీలోపు అభ్యంతరాలు చెప్పేందుకు అవకాశం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: పంచాయతీలో జరిగిన నిధుల గోల్ మాల్ పై లోకాయుక్తలో కేసు నమోదైంది.తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ పక్కదారి పట్టించారని, అదే గ్రామ పంచాయతీలో 9వ వార్డు సభ్యులుగా వున్న ముచ్చేలి కిరణ్‌కుమార్‌రెడ్డి లోకాయుక్తను ఆశ్రయించారు. పంచాయతీలో నిధులు పక్కదారి పట్టినట్టు తమ వద్దనున్న ఆధారాలను లోకాయుక్తకు సమర్పించగా 1334/2025/బి1 గా కేసు నమోదు చేసింది.ఆ కేసులో పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగినప్పటికీ అందుకు సంబంధించిన బాధ్యులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు దారుడు పేర్కొనడంతో సంబంధిత జిల్లా పంచాయతీ అధికారికి లోకాయుక్త నుంచి నోటీసులు చేరాయి.అందుకు సమాధానంగా జిల్లా పంచాయతీ అధికారి నుంచి చిగురువాడలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు అందరికీ ఇప్పటికే షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, అలాగే పంచాయతీ సర్పంచ్‌కి,ప్రస్తుత పంచాయతీ కార్యదర్శికి కూడా షోకాజ్ నోటీసు పంపడం జరిగిందన్నారు.ఆ నోటీసులకు వారి నుండి ఏలాంటి సంజాయిషీ తమకు రానందున మరోసారి నోటీసును జారీ చేయడం జరిగిందన్నారు.వారి నుంచి ఎటువంటి సంజాయిషీ రాకుండానే చర్యలు తీసుకోలేదని వార్డు సభ్యులు కిరణ్ కుమార్‌రెడ్డి లోకాయుక్త నందు కేసు దాఖలు చేశారని,షోకాజ్ నోటీసులకు వారి నుంచి సమాధానం వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని లోకాయుక్తకు నివేదించారు.జిల్లా పంచాయతీ అధికారి నుంచి లోకాయుక్తకు చేరిన నివేదికను జతపరుస్తూ ఆ నివేదికపై ఏదేనీ అభ్యంతరాలు వున్నట్లయితే నవంబరు 19వ తేదీ లోపు చెప్పుకోవాలని లోకాయుక్త ఉత్తర్వులు జారీ చేసింది.ఆమేరకు ఫిర్యాదు దారునికి శుక్రవారం నోటీసు చేరడంతో ఇప్పటికే సమాచార హక్కు చట్టం ద్వారా చిగురువాడ పంచాయతీలో నిధుల గోల్‌మాల్ జరిగినట్టు జిల్లా అధికారులు ధృవీకరణ చేసి ఇచ్చిన రికార్డులను లోకాయుక్తకు సమర్పించనున్నట్టు కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.ఇంతకాలం పంచాయతీకి పరిమితమైన నిధుల గోల్‌మాల్ రగడ లోకాయుక్తకు చేరడంతో మండలంలో ప్రధాన చర్చనీయాంశమైంది.

తల్లులు, చిన్నారుల ఆరోగ్యానికి మలబార్, డబ్ల్యుహెచ్‌ఓ ఒప్పందం

విశాలాంధ్ర-తిరుపతి: మలబార్ గ్రూప్ సి.ఎస్.ఆర్. ప్రాజెక్ట్‌లో భాగంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌ఓ) ఇండియాతో కలిసి 'నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ అవగాహన ఒప్పందంపై మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్, డబ్ల్యూహెచ్‌ఓ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్‌లు మలబార్ ప్రధాన కార్యాలయం, కోయికోడ్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ – డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్.ఓ, డబ్ల్యూహెచ్‌ఓ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి.ముహమ్మద్ అషీల్, మలబార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె, 'థనల్' చైర్మన్ డాక్టర్ వి. ఇద్రీస్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.'నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్ట్ మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు కానుంది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు, చిన్నారులకు ఉచిత పోషకాహారం, ఆరోగ్య సేవలను అందించడం ద్వారా శారీరక, మానసిక మరియు మేధో వికాసానికి తోడ్పడటం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ప్రారంభ దశలో ఢిల్లీలో ఈ ప్రాజెక్ట్ అమలు కానుండగా, తరువాత ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి.

ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ "నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ మా 'హంగర్ ఫ్రీ వరల్డ్' చొరవను మరింత విస్తరిస్తుంది. గర్భధారణ నుండి పిల్లలు ఎదిగే మొదటి 1,000 రోజులు వారి వికాసానికి కీలకం. ఈ దశలో సరైన పోషకాహారం లభించని వారికి సాయపడటమే మా లక్ష్యం. డబ్ల్యూహెచ్‌ఓ మద్దతుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో మలబార్ తన బాధ్యతను మరింతగా నెరవేరుస్తోంది" అని అన్నారు.

చంద్రబాబు గారూ.. మేము చేసిన తప్పేంటి...?

- ధర్మకర్తల మండలి అధ్యక్షుని నియామకంపై పునరాలోచించండి
- కష్ట కాలంలో పని చేసిన వారికి అన్యాయం చేయొద్దు
- మా విన్నపం మన్నించక పోతే నిరవధిక నిరసనలు
- శ్రీకాళహస్తిలో రగులుతున్న తెలుగు తమ్ముళ్లు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'చంద్రబాబునాయుడు గారూ..! మేము చేసిన తప్పేంటి..? మహిళా సీఐ దగ్గర ఒక చెంప దెబ్బ తిన్నందుకే ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి ఇస్తే... నెలల తరబడి జైళ్లలో మగ్గి... నేటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారి పరిస్థితి ఏమిటి..? క్రియాశీల టీడీపీ నేతలపై సగటున పది కేసులు ఉన్నాయి. టీడీపీ కోసం సర్వస్వం కోల్పోయాం. ఇవి గుర్తించకుండా... కనీసం కనీసం ఒక కేసు కూడా లేని... పోలీస్ స్టేషన్ ముఖమే చూడని.. కనీస రాజకీయ పరిజానం లేని జనసేన నేతకు చైర్మన్ పదవి ఇచ్చారు. ఇది చాలా అన్యాయం. ఇలా చేయడం వలన టీడీపీ కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మండలి అధ్యక్షుని విషయంలో పునరాలోచించండి. కష్ట కాలంలో పని చేసిన వారికి అన్యాయం చేయొద్దు. మా విన్నపం మన్నించక పోతే శాంతియుతంగా నిరసనలు చేపట్టక తప్పదు" అని శ్రీకాళహస్తి తెలుగు తమ్ముళ్లు రగిలి పోతున్నారు. అధిష్టానం తన నిర్ణయం మార్చుకోక పోతే నిరవధిక నిరసనలకు సిద్ధమవుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీ పడ్డారు. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు చాలా ఇబ్బందులు పడ్డారు. అక్రమ కేసుల్లో జైలుకు కూడా పోయారు. కష్టాలు పడిన నేతలను కాదని... జనసేనకు చెందిన కొట్టే సాయి ప్రసాద్ కు ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి ఇవ్వడం టీడీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారు. కొట్టే సాయి ప్రసాద్ నియామకం పట్ల శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నారు. టీడీపీ సీనియరు నేత, తనకు నమ్మిన బంటు రంగినేని చెంచయ్యకు ఈ పదవి ఇప్పించాలని ఈయన చాలా ప్రయత్నం చేశారు. మండలి అధ్యక్షులు అయ్యేది రంగినేని చెంచయ్య అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్వయంగా చాలా పర్యాయాలు చెప్పారు. అయితే అధిష్టానం ఈయన ప్రతిపాదన తిరస్కరించి... ఈ పదవి జనసేన నేతకు ఇచ్చింది. దీంతో ఈ జీవోను అడ్డుకోవడానికి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే బీసీల నుంచి పలువురు నేతలు ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. వీరందరూ టీడీపీ కోసం చాలా కష్ట పడ్డారు. జైలుకు కూడా వెళ్లారు. టీడీపీకి ప్రాణం కూడా బీసీలే. అయితే వీరికి మొండి చేయి చూపి మళ్లీ అగ్ర కులాలకు అధ్యక్ష పదవి ఇవ్వడం న్యాయం కాదని వీరు అంటున్నారు. కొట్టే సాయి ప్రసాద్ కు ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి రావడం వెనుక ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వయం కృతాపరాధమేనని టీడీపీ శ్రేణులు బహిరంగంగానే చెబుతున్నారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి కొట్టే సాయి ప్రసాద్ కు కేటాయించ వద్దని జనసేన పూర్వ ఇన్ ఛార్జి వినుత కోట విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మీడియాకు లేఖ పంపారు. ఈ లేఖను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు పంపుతున్నట్లు కూడా పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో తాను పవన్ కల్యాణ్ కలవనున్నట్లు కూడా వినుత కోటా ప్రకటించింది.

హోరెత్తిన 'ఛలో మెడికల్ కాలేజ్' ఉద్యమం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డి, యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో"చలో మెడికల్ కాలేజ్" కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మదనపల్లి లోని ఆరోగ్యవరం వద్ద గల మెడికల్ కాలేజీ ఎదుట యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి, ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో"చలో మెడికల్ కాలేజ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ రెడ్డి, మాజీ ఏమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, దేశాయ్ తిప్పా రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నిస్సార్ అహ్మద్, తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ భూమన అభినయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, హేమంత్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకొచ్చామని, నేడు ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసి పేదలకు ఉన్నత విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వైద్య విద్యను వ్యాపారంగా చేయాలని చూడటం దారుణమన్న అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం పేద ప్రజలపై కక్ష సాధింపు మానుకోవాలని, ప్రైవేటీకరణ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు సీపీఐ, ఏఐయస్ ఫ్,వివిధ ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శులు కిషోర్, దొరబాబు, యువజన విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఉదయ్ వంశీ, మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,పుంగనూరు అధ్యక్షులు కిరణ్ కుమార్,పలమనేరు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జీడి నెల్లూరు అధ్యక్షులు కిషోర్, పీలేరు అధ్యక్షులు దావూద్, సత్యవేడు అధ్యక్షులు వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, భువనేశ్వర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కిషోర్ దాస్, లోకనాథం, బంగారుపాలెం గజేంద్ర, చౌడేపల్లి భరత్, అశోక్, లోకనాథ్ రెడ్డి, రవీంద్ర, ఆదాంపల్లి, సోమశేఖర్ పాల్గొన్నారు.

22 నుండి అక్టోబర్ 2 వరకు చెంగాలమ్మ పరమేశ్వరి శరన్నవరాత్రులు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు శరన్నవరాత్రి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ బి. ప్రసన్న లక్ష్మి ఆలయ ప్రాంగణం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. 22వ తేదీ గొల్లమలు గ్రామం నుండి అమ్మవారికి సారే గ్రామస్తులు దేవస్థానానికి తీసుకురావడంతో దసరా కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రతిరోజు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి అమ్మవారికి మహిళలు సారే సమర్పిస్తారని చివరి రోజు రెండవ తేదీ సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ కుటుంబ సమేతంగా అమ్మవారికి సారిని సమర్పిస్తారని తెలిపారు. 22వ తేదీ పరమేశ్వరి అలంకారంలో, 23వ తేదీ గాయత్రి అలంకారం, 24వ తేదీ శ్రీ అన్నపూర్ణా అలంకారం, 25వ తేదీ శ్రీ అష్ట కాళీ అలంకారం, 26వ తేదీ శ్రీ మహాలక్ష్మి అలంకారం, 27వ తేదీ శ్రీ బాల త్రిపుర సుందరి అలంకారం, 28వ తేదీ శ్రీ చండీ అలంకారం, 29వ తేదీ శ్రీ సరస్వతి అలంకారం, 30వ తేదీ శ్రీ దుర్గా దేవి అలంకారం, 1 తేదీ శ్రీ రాజరాజేశ్వరి అలంకారం, 2 తేదీ శ్రీ మహిషాసుర మర్దని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని తెలిపారు. ప్రతిరోజు సాయంకాలం దేవస్థాన ప్రాంగణము నందు కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఉన్నారు. కావున పట్టణంలోని భక్తులు ఈ శరన్న వరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాల్సిందిగా ఆలయ సహాయక కమిషనర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వేద పండితులు హరి స్వామి, లక్ష్మణ స్వామి, మధు స్వామి, రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిఎంఎఫ్ఎంఈ పథకం..వరం లాంటిది

– చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి

విశాలాంధ –చిత్తూరు : పీఎం ఎఫ్ఎంఈ పథకం ఒక వరం లాంటిదని దీన్ని స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిఆర్డిఏ సమావేశం మందిరంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎం ఎఫ్ఎంఈ) సంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ శాఖల పై అవగాహన ఉన్న ప్రతి ఒకరు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఆధునిక సాంకేతితో సంఘటితరంగాల్లో వ్యాపారస్తులుగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా టమోటా, మామిడి, బెల్లం జామ తదితర ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అణువైన ప్రాంతమని. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ పథకం ద్వారా యూనిట్ వ్యయంలో లబ్ధిదారుల వాటా 10 శాతం పెట్టుబడిగా పెడితే ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పించడంతోపాటు 35 శాతం సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. అలాగే ఈ వ్యాపారానికి సంబంధించి ఆధునిక పద్ధతులు, పరికరాలు వినియోగం, తదితర రంగాల్లో శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఈ రంగాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఇందుకు వ్యవసాయం దాని అనుబంధ శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మధ్య తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి అనువైన వాతావరణం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇందుకు తమ శాఖ ద్వారా సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.. ఈ సందర్భంగా ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ రంగా చేయూత, మార్కెటింగ్, ఆధునిక పద్ధతులు పరికరాలు వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధి మ్యాథ్యూస్, డిపిఎం రవికుమార్, ఏపీఎంలు మధు, సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి, హేమ, పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురుపూజోత్సవం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో శుక్రవారం గురుపూజోత్సవ పురస్కరిస్తు ప్రత్యక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఎం.జీ.ఆర్. మెడికల్ విశ్వవిద్యా లయం కు చెందిన విశ్రాంతి వైస్ చాన్స్ లర్ డా. సుధా సేషయన్‌ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో డైరక్టర్ షార్ శ్రీ ఈ.ఎస్. పద్మకుమార్, కంట్రోలర్ షార్, శ్రీ. జీ. రమేష్ బాబు, అసోసియేట్ డైరక్టర్ శ్రీ ముత్తు చెలియన్ మరియు సీనియర్ మేనేజ్మెంట్ అధికారులతో ప్రారంబించారు. ఈ గురుపూజోత్సవ రోజు పురస్కరిస్తు స్పేస్ సెంట్రల్ స్కూల్ మరియూ కేజె స్కూల్ కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో విధ్యార్థిని విధ్యార్థులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు. స్థానిక ఎం.ఆర్.కె. ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమ నిర్వాహనా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

– డిఆర్ఓ మోహన్ కుమార్

విశాలాంధ్ర – చిత్తూరు: ఓటరు సమగ్ర వివరణ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ పారదర్శకంగా నిర్వహించాలి అని డిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రం నందు జిల్లా పరిధిలోని చిత్తూరు, నగరి, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించిన, నియోజకవర్గ ఎన్నికల అధికారులతో, నియోజకవర్గంలోని సహాయ ఎన్నికల అధికారులతో, ఎన్నికల డిప్యూటీ తాహసిల్దారులతో, బిఎల్ఓ లతో, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్టోరల్ డేటా అనే అంశంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నగరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, చిత్తూర్ మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియను అమలు చేసే ఆలోచనలో భారత ఎన్నికల సంఘం ఉన్నది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ ప్రక్రియను దేశమంతటా చేపట్టాలని భారత ఎన్నికల సంఘం యోచిస్తుంది అని తెలిపారు, బి ఎల్ వోలు ఇంటింటికి వెళ్లి ధ్రువీకరణ చేస్తారు. ఓటర్ పుట్టిన ప్రదేశం గురించి వివరాలను సేకరిస్తారు వయోజనులకు ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు తొలగింపులను చేపట్టడానికి ఎన్నికల సంఘం చేపట్టే ఇది ఒక ప్రత్యేక డ్రైవ్ అని తెలిపారు, సాధారణంగా ఎన్నికలకు ముందు ఈ రకమైన రివిజన్ జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 324 వ అధికరణం ఎన్నికల సంఘం విధులు అధికారాలను వివరిస్తుందని ఎన్నికల సంఘం ఒక స్వతంత్రమైన రాజ్యాంగబద్ధమైన సంస్థ, రివిజన్ నందు అక్రమ వలసదారులను గుర్తించి తొలగించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ వోలు చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూర్ అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక స్వామి

ఆలయ భద్రతపై సమీక్ష

విశాలాంధ్ర – పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామివారి దేవస్థానం కార్యనిర్వాహఅధికారి కార్యాలయంలో మీటింగ్ హాలు నందు ఈరోజు రాష్ట్ర ఆక్టోపస్ ఆధ్వ ర్యంలో రాత్రి ఆలయం మూసిన అనంతరం ఆక్టోపస్ మాక్ డ్రిల్ ఉగ్రవాద నిరోధక వ్యాయామం, నిర్వహించ దానికి పోలీసు శాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, మరియు ఆరోగ్య శాఖల అధికారులు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఎస్పీలు రాజశేఖర్ రాజు, నందకిషోర్, ఆక్టోపస్ డిఎస్పి తిరుమలయ్య వారి ఆధ్వర్యంలో ఆలయ భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎస్పి సాయినాథ్, సీ.ఐ శ్రీధర్ నాయుడు, చిత్తూరు పోలీస్ శాఖ అధికారులు, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, ఈ.ఈ వెంకటనారాయణ ,ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏ.ఈ శివాంజనేయులు, పవన్, కాణిపాకం ఎస్సై నరసింహులు, ఆక్టోపస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన హెచ్‌సిసిసి ప్రతినిధుల బృందం

విశాలాంధ్ర – సత్యవేడు: చెన్నైలోని హిందూస్తాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (హెచ్‌సిసి)కు చెందిన 25 మంది ప్రతినిధుల బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించి, ఇక్కడ వ్యాపార అవకాశాలు, పారిశ్రామిక సామర్థ్యాన్ని పరిశీలించింది.సంస్థ చైర్మన్ గోపీనాథ్,వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తాతియా నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక ప్రయోజనాలు,ఇతర ప్రత్యేకతల గురించి శ్రీసిటీ అధ్యక్షుడు (ఆపరేషన్స్) సతీష్ కామత్ వారికి వివరించారు. ఈ సందర్భనపై స్పందిం చిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వివిధ రంగాల వ్యాపార చర్చల నిర్వహణలో హెచ్‌సిసి కీలక పాత్ర పోషిస్తుంద న్నారు. పరిశ్రమ, ప్రభుత్వం,వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థ మధ్య వారధిగా హెచ్‌సిసి పాత్రను ఆయన ప్రశంసించారు.వారి పరిశీలనలు సూచనలు శ్రీసిటీలోని చిన్న మధ్య తరహా సంస్థల బలోపేతానికి దోహదం చేస్తాయని చెప్పారు.పర్యటనలో భాగంగా శ్రీసిటీ అధికారులతో చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు, వివిధ అంశాల గురించి నిశితంగా ఆరాతీసి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం డైకిన్,వరుణ్ బేవరేజెస్ (పెప్సికో),ఎమ్మెస్సార్ గార్మెంట్స్ పరిశ్రమలను సందర్శించారు. కంపెనీల సాంకేతిక నైపుణ్యాలు, తయారీ విధానాలను పరిశీలించారు. సందర్శనకు సహకరించిన శ్రీసిటీ యాజమాన్యానికి గోపీనాథ్ ప్రవీణ్ తాతియా తెలిపారు.శ్రీసిటీ ప్రణాళిక, పెట్టుబడి అనుకూల వాతావరణాన్ని కొనియాడారు. పారిశ్రామిక నగరంగా శ్రీసిటీ మరింత అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.చెన్నై కేంద్రంగా 1945లో స్థాపించ బడిన హిందూస్తాన చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ,దేశంలోని స్వతంత్ర, లాభాపేక్షలేని వ్యాపార సంస్థలలో ఒకటి.వాణిజ్య సంబంధాలను ప్రోత్స హించటం,వ్యాపార విధానాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఇది పని చేస్తుంది.వ్యాపారులకు ఆధునిక వ్యాపార మార్గదర్శకాలు, మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణ,అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తుంది.